**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

శని వారం

7.5.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-72

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృధ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak





## తెలంగాణ
# ఆకాంక్షలను నెరవేరుస్తాం

- ఆత్మబలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణకు అండగా ఉంటా
- తెలంగాణ ఏర్పాటుతో కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారు
- తెలంగాణలో ప్రజా ప్రభుత్వం లేదు...రాజచరిక పాలన సాగుతోంది
- తెలంగాణ ఆకాంక్షలను తాకట్టు పెట్టిన కెసిఆర్
- బిజెపితో కెసిఆర్‌కు అవగాహన..అందుకే ఇడి,సిబిఐ విచారణలు లేవు
- వరంగల్ డిక్లరేషన్ మేరు కట్టుబడి పనిచేస్తాం
- రెండుసార్లు టిఆర్‌ఎస్‌ను గెలిపించారు..ఈ దఫా కాంగ్రెస్‌ను గెలిపించండి
- టిఆర్‌ఎస్‌తో కలిసి సనిచేసే ప్రశ్నే ఉండదని స్పష్టీకరణ
- వరంగల్ రైతు సంఘర్షణ సభలో రాహుల్ ఉద్వేగపూరిత ప్రసంగం

**వరంగల్, మే 6 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి ఎంతగా కష్టపడ్డామో..ఇక తెలంగాణ అభివృద్ది సంక్షేమం కోసం కాంగ్రెస్ అంతకు మించిన బాధ్యతతో పనిచేస్తుందని కాంగ్రెస్ అగ్రనే రాహుల్ గాంధీ ప్రకటించారు. తెలంగాన ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చేలా కృషి చేస్తామన్నారు. అంతేగాకుండా దగాపడ్డ రైతులు, ఇతర వర్గాలను ఆదుకుని అక్కున చేర్చుకుంటామన్నారు. వరంగల్ డిక్లరేషన్ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. ఎందరో ప్రాణత్యాగంతో, బలిదానాలతో ఏర్పాడ్డ తెలంగాన దగా పడ్డదన్నారు. ఇలా జరుగుతుందని తాముకూడా అనుకోలేదన్నారు. సోనియాగాంధీ ఓ సదాశయంతో తెలంగాణ ప్రజల కల నెరవేరిస్తే కెసిఆర్ దానిని వంచించారని అన్నారు. వరంగల్ రైతు సంఘర్షణ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎందరో త్యాగంతో ఏర్పడిందని, ఏ ఒక్కరితోనో..లేదా ఏ ఒక్కరి కోసమో తెలంగాణ ఏర్పడలేదని గుర్తుచేశారు. రాబోయే కాలంలో అందరూ సుభిక్షంగా ఉండ డానికి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. టీఆర్‌ఎస్ పరిపాలనలో పూర్తిగా విఫలమైందని తప్పుబట్టారు. అవినీతిలో మునిగిపోయిన కెసిఆర్ తన కుటుంబం కోసం తెలంగాణ ఆకాంక్షలను కాలరాసారని మండిపడ్డారు. మనం ఊహించిన విధంగా తెలంగాణ అభివృద్ది జరగలేదని, తెలంగాణలో కేవలం ఒక కుటుంబానికే మేలు జరుగుతోందని విమర్శించారు. 2వ


## రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం

- వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ ప్రకటన
- కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేల పెట్టుబడి సాయం
- రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు సాయం
- నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేవారిపై పీడీ యాక్ట్
- ఆదివాసీలకు పోడు భూములపై యాజమాన్య హక్కు
- పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**వరంగల్, మే 6 (అక్షర వెలుగు):** టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వరంగల్ డిక్లరేషన్ ప్రకటించారు. వరంగల్‌లో రైతు సంఘర్షణ సభలో భాగంగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రైతు సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. తాము ఇందిరమ్మ రైతు భరోసా పథకం తెస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. కౌలు రైతులకు ఎకరానికి రూ. 15వేల పెట్టుబడి 2వ

## డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదు



- బూస్టర్ డోస్‌ను కేంద్రం ఉచితంగా ఇవ్వాలి
- కేంద్రానికి లేక రాశానని వెల్లడించిన మంత్రి హరీష్ రావు
- కోఠి మెటర్నిటీ హాస్పిటల్‌లో ఐసీయూ, లేబర్ రూం ప్రారంభం

**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** దేశ, రాష్ట్ర ప్రజలకు బూస్టర్ డోస్‌ను కేంద్రం ఉచితంగా ఇవ్వాల్సిందేనని తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కోఠి మెటర్నిటీ ఆసుపత్రిలో కొత్త బ్లాక్‌ను, ఐసీయూను, లేబర్ రూంను ప్రారంభించారు. కోఠి మెటర్నిటీ హాస్పిటల్‌లో నూతన బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఐసీయూ, లేబర్ రూమ్స్, బెడ్స్‌ను వైద్యారోగ్య శాఖ .... 2వ

## డ్రగ్స్ వాడకందారులపై
## నిరంతర నిఘా



బహద్దూర్‌పురాలో పట్టుబడ్డ డ్రగ్స్ ముటా

వివరాలు వెల్లడించిన సిపి ఆనంద్

**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** డ్రగ్స్ కేసులు పట్టుబడిన వారికోసం కొత్త కౌన్సెలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. డ్రగ్స్ వినియోగదారులపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని చెప్పారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని బహదూర్‌పురాలో డ్రగ్స్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను సీవీ 2వ

## తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కరోనా నిబంధనలతో పరీక్షల నిర్వహణ

కేంద్రాల వద్ద పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్/అమరావతి, మే 6 (అక్షర వెలుగు):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. రెండేళ్ల కరోనా విరామం తరవాత విద్యార్థులు తిరిగి పరీక్షలు ఎదుర్కొంటున్నారు.ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మాస్కుధారణ తప్పనిసరి అని ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా శుక్రవారం నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభ మయ్యాయి. పరీక్ష కేంద్రాల్లో క్లీన్ అండ్ గ్రీన్‌తోపాటు శానిటైజేషన్ కార్యక్రమాలు పరీక్షలు పూర్తయ్యే వరకు కొనసాగే విధంగా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. విద్యార్థుల మధ్య భౌతిక దూరం ఉండేలా సిట్టింగ్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ.. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలున్న వారికి ప్రత్యేకంగా ఐసోలేషన్ గదులు ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రం ఆవరణలో, బయట నీడ లేకుంటే ప్రత్యేక షామియానాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంది. విద్యుత్, తాగునీటి సౌకర్యంతోపాటు అత్యవసర వైద్య సేవల కోసం ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. డీహైడ్రేషన్ నుంచి విద్యార్థులను రక్షించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. పరీక్ష కేంద్రంలో వాటర్ బాటిల్ మాత్రమే అనుమతిస్తారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను లోనికి అనుమతించరు. ఇకపోతే తెలంగాణలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఇంటర్ 2వ

## ప్రధాని మోడీ మరోమారు స్వదేశీ వస్తు నినాదం



దేశీయ తయారీ వస్తువులనే వాడాలి

స్టార్టప్‌లకు ప్రాధాన్యం పెరిగింది

జైన్ బిజినెస్ మీట్‌ను వీడియో ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ 2వ

## రాహుల్ సభకు రాజగోపాల్‌రెడ్డి దూరం

పిసిసి చీఫ్ రేవంత్‌తో విభేదాలే కారణం



**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** వరంగల్‌లో రాహుల్ గాంధీ సభకు మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దూరంగా ఉన్నట్లు సమాచారం. రాహుల్ సభకు హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో వారం రోజుల నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం పలుమార్లు పరిశీలించింది. దాదాపు కాంగ్రెస్ 3వ

## టిడిపి సీనియర్ నేత, మాజీమంత్రి బొజ్జల మృతి



అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస

బొజ్జల మృతికి సిఎం కెసిఆర్, చంద్రబాబుల సంతాపం

**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** తెలుగుదేశం పార్టీ మరో సీనియర్ నేతను కోల్పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంలో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గోపాలకృష్ణారెడ్డి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి నుంచి ఐదు సార్లు 3వ

## రాహుల్ రాకపై టిఆర్‌ఎస్‌లో ఉలిక్కిపాటు

- వరుసగా విమర్శలకు దిగిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- ట్విట్టర్ వేదికగా మరోమారు ప్రశ్నలు సంధించిన కెటిఆర్, కవిత
- తెలంగాణ పథకాల గురించి తెలుసుకోవాలంటూ సలహా

**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనను వ్యతిరేకిస్తున్న టిఆర్ఎస్ వరుసగా విమర్శలు చేస్తోంది. గత కొన్ని రోజులుగా మంత్రులు, ఎమ్మెల్యేలు విరుచుకు పడుతున్నారు. తెలంగాణ కోసం ఒక్కనాడయినా మాట్లాడారా అని నిలదీసారు. తాజాగా మంత్రి కెటిఆర్, కవితలు కడూఆ ట్విట్టర్ వేదికగా ప్రశ్నలు సంధించారు. తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీకి స్వాగతం పలుకుతున్నామని కేటీఆర్ తెలిపారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై స్టడీ చేయాలని సూచించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ



2వ

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి

సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేఖ రాశారు. వరి ధాన్యం కొనుగోలుకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అకాల వర్షంతో రైతులు నష్టపోయారని అన్నారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం మేరకు ధాన్యం కొనుగోలుకు కేంద్రం సిద్ధమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, రాజకీయ ప్రయోజనాలే తప్ప తెలంగాణ రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదన్నారు. కనీసం రైతులకు గన్నీ సంచులను కూడా సమకూర్చడం లేదని లేఖలో మండిపడ్డారు. ఐకేపీ కేంద్రాలను సకాలంలో ప్రారంభించని ప్రభుత్వం వైఫల్యం వల్లే ఇవాళ రైతులు తీవ్రంగా నష్టపోయారని లేఖలో బండి సంజయ్ పేర్కొన్నారు. అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయించి, 20 రోజులు గడుస్తున్నా కేవలం 2500 కేంద్రాలను మాత్రమే 2వ

# సంపాదకీయం

## కరోనా మరణాలు దాచేస్తే దాగవు !

భారత ప్రజల ప్రస్తుత పేదరికం అంటే ఏమిటో చూస్తున్నారు. నిరుద్యోగం అంటే ఏమిటో చూస్తున్నారు. ఉపాధి లేకపోవడం, వలసబాట పట్టడం, ఆకలి కేకలు వేయడం...పెరిగింది. ఏ నాగరీక దేశమూ ఎన్నడూ చవిచూడని విధంగా ప్రస్తుతం భారతదేశం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. మరీ ముఖ్యంగా రెండున్న రేళ్లుగా కరోనా దెబ్బతో ప్రజలు విలవిల్లాడి పోతున్నారు. అయినవారిని పోగొట్టుకోవడమే కాదు..వారితో పాటు డబ్బును పోగొట్టుకున్నారు. ప్రాణాలను రక్షించుకోవడానికి ఒక్కో కుటుంబం లక్షల్లో అప్పులు చేసింది. ఆస్పత్రులకు చెల్లించడానికి ఉన్న ఆస్తులను తెగనమ్మారు. కనీసం ఒక్కో కుటుంబం 10 నుంచి 25 లక్షల వరకు తగలేశారు. ఇంతకుమించి కూడా ఖర్చు పెట్టిన కుటుంబాలు ఉన్నాయి. ఇందులో బతికిన వారు బతికారు. పోయినవారు పోయారు. ఇప్పుడా కుటుంబాలు దీనస్థితిలో ఉన్నా ఆదుకునే పాలకులు లేరు. అంతేనా అంటే సుప్రీం ఇవ్వమన్న 50వేల పరిహారం కూడా ఇవ్వడం లేదు. మరీముఖ్యంగా కరోనా మరణాలను కూడా దాచిపెట్టి ప్రభుత్వాలు ప్రజలకు ద్రోహం చేశాయి. గత పాతికేళ్లలో ఒక యూరోపియన్ దేశ జనాభాతో సమానమైన భారత జనాభా ఆకలి మరణాల వెల్లువలో కొట్టుకుపోయింది. భారత్‌లో ఇంత కటిక పేదరికానికి, కరువు కాటకాలు పదేపదే సంభవించడానికి కారణాలు ఏమిటన్న అంచనాలు వేయడానికి పాలకులకు తీరిక లేదు. ఆసక్తి అంతకన్నా లేదు. జనాభా పెరుగుదలే కారణమని, ఈ పరిణామం అనివా ర్యంగా కరువు కాటకాలకు దారితీస్తుందని అంటున్నారు. అయితే జనాభా పెరుగుదల కూడా కారణమైనా దానిని అరికట్టడానికి కూడా చర్యలు తీసుకోవాలి. నిజానికి వలసదాడులు లేకపూర్వం భారత్ బంగారు దేశంగా ఉండేది. ముస్లింల దాడులు, పరాయి దేశాల దాడులు, బ్రిటిష్ సామ్రాజ్యాలతో మొదలైన పతనం నేటికీ కొనసాగుతోంది. భారత్‌ను అన్నిరంగాల్లో వలస పాలకులు దెబ్బతీసారు. ఈ క్రమంలో స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల సంబరాలు పేరిట ఆజాదీకా అమృతోత్సవం జరుపుకుంటున్న వేళ ప్రపంచ ఆరోగ్య సంస్థ కరోనా మరణాలపై వెల్లడించిన గణాంకాలు కొద్దిగా నిజాలకు దగ్గరగా ఉన్నాయి. అయితే ఈ లెక్కలను సహజంగానే ఘనత వహించిన మోడీ ప్రభుత్వం కొట్టి పారేసింది. ఆయన బాటలోనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరోనా మరణాల లెక్కలు దాచాయి. అయితే లెక్కలు దాచినంత మాత్రాన నిజాలు దాగవు. చనిపోయిన వారు లేచిరాకున్నా ఏ ఊరుకు వెళ్లినా, గల్లీకి వెళ్లినా ఆయా కుటుంబాలు తమవారి మరణాల గురించి లెక్కలు చెబుతారు. కరోనా కాటుతో మనదేశంలో 47లక్షల మందికిపైగా మరణించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్ఓ ప్రకటించింది. ఈ మేరకు రూపొందించిన నివేదికను విడుదల చేసింది.ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధిక మరణాలు మనదేశంలో చోటుచేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన 4,81,000 కరోనా మృతుల సంఖ్యతో పోలిస్తే ఇది 10 రెట్లు ఎక్కువ. దీంతో ఈ నివేదిక తీవ్ర కలకలం రేపింది. నివేదిక విడుదలైన కొద్ది సేపటికే కేంద్ర ప్రభుత్వం తీవ్రం గా స్పందించింది. మరణాలను ఏ ప్రాతిపదికన నిర్ధారించారని ప్రశ్నించింది.

కరోనా మరణాల విషయంలో మొదటి నుండి పారదర్శకంగా ఉన్నామని, మృతుల సంఖ్యను తక్కువ చేసి చూపే ప్రయత్నం ఎక్కడా చేయలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. 2020 జనవరి ఒకటవ తేది నుండి 2021 డిసెంబర్ 31 వ తేది వరకు దేశ వ్యాప్తంగా 4.81 లక్షల కరోనా మరణాలు మాత్రమే చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, అదే సమయంలో 47 లక్షల మందికి పైగా కరోనా బారిన పడి మరణించారని డబ్ల్యుహెచ్ఓ తాజాగా ప్రకటించింది. కరోనా వైరస్‌తో పాటు దాని కారణంగా వివిధ రకాల వ్యాధుల బారిన పడి మరణిం చిన వారిని కూడా కోవిడ్ మృతుల జాబితాలోనే చేర్చినట్లు డబ్ల్యుహెచ్ఓ నివేదికలో వివరిం చింది. అయితే, నాలుగైదు రోజుల క్రితం కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో 2020వ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 81 లక్షల మంది వివిధ కారణాలతో మరణించారని పేర్కొంది. ఈ సంఖ్య ప్రతి ఏడాది చోటుచేసుకునే మరణాల కన్నా 6శాతం ఎక్కువ. ఈ ఆరుశాతం మంది కరోనాతో మరణించి ఉంటారన్న విశ్లేషణలు వచ్చాయి. ఆ సంఖ్యతో పోల్చుకున్నా కూడా డబ్ల్యుహెచ్ఓ తాజా నివేదికలో పేర్కొన్న సంఖ్య చాలా ఎక్కువ. అయితే అనేక స్వచ్ఛంధ సంస్థలు కూడా కరోనా మరణాల గురించి అప్పట్లోనే లెక్కలు చెప్పాలి. 50 లక్షలకు పైగానే మరణాలు సంభవించాయని పేర్కొంది. నిజానికి అన్ని దేశాలు కూడా కరోనా మరణాల లెక్కలను తక్కువ చేసి చూపే ప్రయత్నాలే చేశాయి. అంటే కరోనా ప్రభావం తక్కువని చెప్పడా నికి నానాతంటాలు పడ్డాయి. డబ్ల్యుహెచ్ఓ సవరించిన లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 1.50 కోట్ల మంది కరోనా రక్కసి బారినపడి మరణించారు. దిగువ మధ్యతరగతి ఆదాయ దేశాల కు చెందిన 53 శాతం ఈ వ్యాధి బారిన పడి ప్రాణాలు కోల్పోయారని, ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశాలకు చెందిన వారు28 శాతం మంది, అధికాదాయ దేశాల వారు 15శాతం మంది కరోనా బారినపడి మృతి చెందినట్లు డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. అల్పాదాయ దేశాల్లో 4 శాతం కరోనా మరణాలు సంభవిం చాయి. ఇదిలావుంటే కరోనా మహమ్మారి మిగిల్చిన విషాదం ఇంతని చెప్పడానికి లేదు. అన్ని రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బకొట్టింది.. వైద్య రంగంలోని లోటును కళ్లకు కట్టింది.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మహమ్మారి బారినపడి కోలుకోగా.. దాదాపు కోటిన్నర మంది ప్రాణాలు వదిలారు. కరోనా కారణంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా 1.49 కోట్లమంది ప్రపంచవ్యాప్తంగా ప్రాణాలు విడిచినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. దేశాలవారీగా వివరాలను కూడా వెల్లడించింది. ఈ లెక్కలు తప్పని చెప్ప డానికి లేదు. విలయం తాలూకు విషాదాలు ఇంకా వెన్నాడుతూనే ఉన్నాయి. కోట్లాది కుటుంబాలు ఇంకా విషాదం నుంచి తేరుకోలేదు. ఈ క్రమంలో తగిన చర్యలు తీసుకుని ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. పెరుగుతున్న ధరలను, నిరుద్యోగాన్ని కంట్రోల్ చేయాలి. ఉపాధి అవకాశాలను పెంచాలి. సామాన్యులకు బతకగలిగేలా భరోసా ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వాల చిత్తశుద్ధి బయటపడుతుంది.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# అందరి చూపూ రాజ్యసభ సీటుపైనే

**అధికార టిఆర్ఎస్‌లో రాజ్యసభ సీటు వేడి • ఎవరిని చేరదీస్తారో త్వరలోనే వెల్లడి**



**హైదరాబాద్, మే 6(అక్షర వెలుగు):** రాష్ట్రంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి ఈ నెల 30వ తేదీన ఉపఎన్నిక జరగనున్న నేప్యథ్యంలో అధికార టిఆర్ఎస్‌లో అప్పుడే రాజ్యసభ ఎన్నికల వేడి మొదలైంది. ఈ స్థానంలో ఎవరు ఉంటారన్నది ఇప్పుడు చర్చగా మారింది. కెసిఆర్ ఈ స్థానాన్ని ఎందుకు ఖాళీ చేయించారన్నది నేటికీ తెలియడం లేదు. స్వయంగా కెసిఆర్ రాజ్యసభకు వెళతారా అన్నది కూడా చర్చనడుస్తోంది. ఢిల్లీలో మకాం వేయడం ద్వారా కేంద్రంలో భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని కెసిఆర్ అభిప్రాయంగా ఉంది. ఈ క్రమంలో ఆమన రాజ్యసభకు పోటీ చేస్తారనే ప్రచారం సాగింది. అయితే మరో ఏడాదిలో రాష్ట్రంలో ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే విపక్ష కాంగ్రెస్, బిజెపిలు టిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టాయి. ఈ క్రమంలో కెసిఆర్ అధికారాన్ని కొడుక్కు అప్పగించి ఢిల్లీకి వెళతారా అన్నదికూడా అనుమానమే. ఈ నేపథ్యంలో ఖాళీ అవుతున్న స్థానం నుంచి ఎవరికి రాజ్యసభ అవకాశం కల్పిస్తారన్న చర్చ నడుస్తోంది. సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెడితే దేశంలో పెనుమార్పులు చోటుచేసుకుంటాయని టిఆర్ఎస్ కూడా భావిస్తోంది. 2018లో టిఆర్ఎస్ తరపున రాజ్యసభకు ఎన్నికైన బండా ప్రకాశ్ ముదిరాజ్ గత ఏడాది నవంబర్‌లో శాసన మండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. దీంతో గత ఏడాది డిసెంబర్ 4న ఆయన రాజ్యసభకు రాజీనామా చేశారు. దీంతో ఈ ఉపఎన్నిక అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఉపఎన్నిక షెడ్యూల్‌ను ప్రకటించింది. వాస్తవానికి ఈ స్థానంతో పాటు టిఆర్ఎస్ పార్టీకి చెందిన కెప్టెన్ లక్ష్మీకాంతరావు, డి. శ్రీనివాస్ వచ్చే నెలలో తమ ఆరేళ్ల పదవీ కాల పరిమితి పూర్తి చేసుకుంటున్నారు. దీంతో మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడతుందని అంతా భావించారు. కానీ కేంద్ర ఎన్నికల సంఘం కేవలం ఖాళీ అయిన బండా ప్రకాశ్ స్థానానికి మాత్రమే ఎన్నికను నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించింది. వచ్చే నెలలో మరో రెండు రాజ్యసభ స్థానాలు కూడా ఖాళీ అవుతున్నా. వాటి విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిల పదవి కాలం కూడా జూలై, ఆగస్టులో పూర్తి కానున్నందున ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలను భర్తీచేయాల్సి ఉంటుంది. రాజ్యసభలో రాష్ట్ర నుంచి మొత్తం ఏడుగురు సభ్యులకు ప్రాతినిధ్యం ఉండగా, మొత్తం మూడు సీట్లు ఖాళీ అవుతున్నాయి. కానీ ఎన్నికల సంఘం కేవలం ఉప ఎన్నికకు సంబంధించే షెడ్యూల్‌ను వెలువరించింది. ఈ నేపథ్యంలో ఖాళీ అవుతున్న రెండు స్థానాలకు ఎన్నికలు వచ్చే నెలలో గానీ జరిగే అవకాశం ఉండకపోవచ్చు. ఇకపోతే ఈ ఉప ఎన్నికలో ఎవరికి టిక్కెట్ ఇస్తారన్నది కూడా కెసిఆర్ వెల్లడించలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ దక్కని మాజీ ఎంపీలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మందా జగన్నాథం, ప్రొఫెసర్ సీతారామ్ నాయక్ కూడా రాజ్యసభ సభ్యత్వాన్ని ఆశిస్తున్నారు. మారిన పరిస్థితుల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త, బ్రహ్మణ నాయకుడు రాజం కూడా అవకాశం కోసం చూస్తున్నారు. ఇటీవల ఆయన మళ్లీ కెసిఆర్‌కు దగ్గరయ్యారు. గతంలో ఆయనను రాజ్యసభకు పంపిస్తామని కూడా కెసిఆర్ హామీ ఇచ్చారు. ఈ స్థానం నుంచి ఎవరిని ఎంపిక చేయాలనే అంశంపై సిఎం కెసిఆర్ కూడా త్వరలోనే పార్టీలోని పలువురు ముఖ్య నేతలతో మంతనాలు జరపనున్నారని తెలుస్తోంది. ఆ సమావేశంలోనే పార్టీ అభ్యర్ధి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశముందని పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

## తెలంగాణ ఆకాంక్షలను నెరవేరుస్తాం

మొదటి పేజీ తరువాయి) నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ సభ్యుల ఎందరో ఇక్కడ ఉన్నారని తెలిపారు. ప్రతి రోజు నిరాశతో ఎందరో తెలంగాణలో ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అలాగే తెలంగాణలో టీఆర్ఎస్‌తో పొత్తుపై రాహుల్ గాంధీ క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎవరితోనూ పొత్తుపెట్టుకోదని స్పష్టం చేశారు. తెలంగాణను దోచుకున్న వారితో పొత్తులుండవ్ అని తెలిపారు. పొత్తు గురించి కాంగ్రెస్ నేతలు ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. టీఆర్ఎస్‌తో పొత్తు కొరుకునే కాంగ్రెస్ నేతలు ఎవరైనా టీఆర్ఎస్‌లోకి లేదా బిజెపిలోకి వెళ్లి పోవచ్చని అన్నారు. ఇక వరంగల్ సభా వేదికగా సొంత పార్టీ నేతలకు రాహుల్ డైరెక్ట్ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ విధానాలు విమర్శిస్తే సహించేది లేదని, ఎంత పెద్ద వారైనా పార్టీ నుంచి బయటకు గెంటిస్తామని హెచ్చరించారు. తెలంగాణ సీఎం రైతుల కష్టాలు వినట్లేదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడలేదని, రాష్ట్రంలో రాజరికం నడుస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రైతుల బాధ వినడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణ రైతులు ఆందోళన చెందవద్దని, అధికారంలోకి వచ్చాక రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఇవి ఒట్టిమాటలు కావు, తెలంగాణ కలలు నెరవేర్చే మొదటి అడుగని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిందని గుర్తు చేశారు. అక్కడ రైతులకు మద్దతు ధరలతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. 'యువతకు ఉద్యోగాలు రాలేదు. ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిది? తెలంగాణలో వేల కోట్లుదోచుకున్న దొంగ ఎవరు? కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చాం. తెలంగాణకు ముఖ్యమంత్రి కాదు.. రాజు ఉన్నాడు. తెలంగాణ ఇస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందనుకున్నాం. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ప్రతిహామీని నెరవేరుస్తాం' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఎంతోమంది త్యాగాలతో తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు.. ఈ వేదిక మీద భర్తల్ని పోగొట్టుకున్న రైతు కుటుంబాలు ఉన్నాయని, వీరి వేదనకు ఎవరు కారణమని ప్రశ్నించారు. ఇటువంటి బాధిత రైతులు రాష్ట్రమంతా ఉన్నారన్నారని, తెలంగాణ కల సాకారం చేసుకోవడానికి రక్తాన్ని, కన్నీళ్లను చిందించారని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజల కలను నెరవేర్చింది కాంగ్రెస్‌యేనని స్పష్టం చేశారు. గత రెండు ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను ఆదరించిన ప్రజలు ఈవచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలపించాలన్నారు. అప్పుడు మనమంతా కలలు కన్న ప్రభుత్వం వస్తుందన్నారు. తెలంగాణ కలలు సాకారం కావడానికి తాను కూడా వెన్నంటి ఉంటానని హామీఇచ్చారు. బిజెపి ఎలాగూ అధికారంలోకి రాదని తెలిసి, ఢిల్లీలో కూర్చుని కీ ఇస్తోందన్నారు. అవినీతికి పాల్పడిన కెసిఆర్‌పై ఇడి, సిబిఐ దర్యాప్తులు లేవన్నారు. అంటే వారిద్దరి మధ్య అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ బిజెపితో కలవదన్నారు. అలాగే తెలంగాణకు ద్రోహం చేసిన కెసిఆర్‌తో అస్సలు కలవబోమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌తోనే తమ పోరాటమని కుండబద్దలు కొట్టారు. రైతులకు ప్రకటించిన విధంగానే గిరిజనులకు వారి పదిశాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామన్నారు. దీనికి సంబంధించి మరో సందర్భంలో ప్రకటన చేస్తామని అన్నారు.

## డ్రగ్స్ వాడకందారులపై నిరంతర నిఘా

మొదటి పేజీ తరువాయి) ఆనంద్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిందితుల నుంచి 225 గ్రాముల బ్రౌన్‌షుగర్, 28 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ముఠాలోని నలుగురిని అరెస్టు చేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. ప్రధాన నిందితుడు షాజాద్ సయ్యద్ గతంలో ముంబై డ్రగ్స్ కేసులో అరెస్టు అయ్యాడని వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వరుసగా డ్రగ్స్ దొరుకుతున్నాయని సీపీ ఆనంద్ అన్నారు. ఆఫ్రికా దేశాల నుంచి ఇక్కడికి తీసుకొస్తున్నారని చెప్పారు. ఇప్పటికే రూ.125 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక్కడికి వచ్చిన మత్తుమందును ముంబై, ఢిల్లీకి తరలిస్తున్నారని వెల్లడించారు. గత 10 ఏండ్లలో దేశంలో 70 శాతం డ్రగ్స్ వాడకం పెరిగిందని ఎన్సీబీ చెబుతున్నదని చెప్పారు. ఎన్సీబీ, డీఆర్ఐ, ఈడీ, కస్టమ్స్, సీఐ సీఈఎల్ఎల్, సీఐఎస్ఎఫ్ కలిసి పనిచేస్తే డ్రగ్స్ రాకెట్‌ను నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగదారులపై నిరంతరం నిఘా ఉంచుతామని సీపీ చెప్పారు. డ్రగ్స్ వాడేవారికి రక్త, యూరిన్ పరీక్షలు చేస్తామన్నారు. వారానికి ఒకసారి వారి అనుమతితోనే పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటివరకు 300 మందికి పైగా డ్రగ్స్ వినియోగదారులకు పరీక్షలు చేశామని వెల్లడించారు. డ్రగ్స్ వినియోగదారులను కట్టడి చేసేందుకే కొత్త కౌన్సెలింగ్ విధానం తీసుకొచ్చామని తెలిపారు.

## డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి) మంత్రి హరీశ్‌రావు మంత్రులు మహముద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ....డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బూస్టర్ డోస్‌ను ఉచితంగా ఇవ్వాలని కేంద్ర మంత్రికి స్వయంగా తానే లేఖ రాశానని హరీశ్‌రావు గుర్తు చేశారు. 18 నుంచి 59 ఏండ్ల వయసు మధ్య వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా బూస్టర్ డోస్ ఇవ్వాలన్నారు. దీనికి అనుమతి ఇవ్వాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. కానీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ విషయంలో మరోసారి కేంద్రానికి లేఖ రాసి, సంప్రదింపులు జరుపుతామన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ దేశ, రాష్ట్ర ప్రజలకు ఉచితంగా బూస్టర్ ఇవ్వాలని మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని బస్తీవాసులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుభవార్త వినిపించారు. టీ డయాగ్నోస్టిక్స్, బస్తీ దవాఖానాలకు అనుబంధంగా హైదరాబాద్‌లో రేడియోలజీ ల్యాబ్స్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లో 10 రేడియోలజీ ల్యాబ్స్ ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. రేడియోలజీ ల్యాబ్‌ల్లో అల్ట్రా సౌండ్ పరీక్షలు, 2డీ ఎకో, ఎక్స్ రే, మెమోగ్రఫీ లాంటి పరీక్షలను బస్తీవాసులకు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మొత్తం 12 పెట్టాలని నిర్ణయించాం.. కానీ 10 పూర్తయ్యాయి. మరో 2 ల్యాబ్‌లను పదిహేను రోజుల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. టీ డయాగ్నోస్టిక్స్, బస్తీ దవాఖానాల ద్వారా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో రూ. 2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్‌ను ఇవాళ ప్రారంభించుకున్నామని తెలిపారు. కోఠిలోని ఈఎన్టీ హాస్పిటల్‌లో అవసరాలకు అనుగుణంగా రూ. 35 కోట్లతో అధునాతన భవనం కట్టేందుకు శంకుస్థాపన చేశామని చెప్పారు. ఈ భవనంలో 110 పడకలు, 8 ఆపరేషన్ థియేటర్లు, అధునాతన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈఎన్టీ హాస్పిటల్‌లో రూ. 2 కోట్ల 20 లక్షలతో సిటీ స్కాన్‌ను కూడా ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో మూడు పూటలా నాణ్యమైన ఉచిత భోజనం పెట్టేందుకు చర్యలు చేపట్టామని హరీశ్‌రావు తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. పేషెంట్స్ కు ఆస్పత్రి లోపలా భోజనం పెడుతారు. వారి అటెండెన్స్‌కు ఆస్పత్రి వెలుపల భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల నుంచి రోగులను, వారి సహాయలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పేషెంట్స్‌తో పాటు వారి అటెండెన్స్‌కు షెల్టర్ హోమ్స్ కడుతున్నామని చెప్పారు. వెటర్నిరికి సంబంధించి.. నిలోఫర్‌లో 8 యూనిట్స్, పేట్ల బురుజులో 8 యూనిట్స్ ఉన్నాయి. కోఠిలో కేవలం 2 యూనిట్స్ ఉన్నాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. పేట్లబురుజు, నిలోఫర్ నుంచి మరికొన్ని యూనిట్లను కోఠి హాస్పిటల్‌కు తరలిస్తామన్నారు. శానిటేషన్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఒక్కో బెడ్‌కు శానిటేషన్ కోసం ప్రతి నెలకు రూ. 5 వేల నుంచి రూ. 7500లకు పెంచామన్నారు. శానిటేషన్ కోసం ప్రతి సంవత్సరం రూ. 150 కోట్ల నుంచి 200 కోట్లు ఖర్చు పెడుతున్నామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతామని చెప్పారు. డైట్ కాంట్రాక్ట్ కూడా డబుల్ చేశామన్నారు. వీటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. రాబోయే 20 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవు తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జంట నగరాల ప్రజలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు ఈ ఆస్పత్రులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అతి త్వరలోనే హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కరోనా సమయంలో తాత్కాలిక ప్రతిపాదికన పని చేసిన సిబ్బందికి ఈ భర్తీలో వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయించామని

## రాహుల్ రాకపై టిఆర్ఎస్‌లో ఉలిక్కిపాటు

(మొదటి పేజీ తరువాయి) పథకాలు అమలు చేయాలని కేటీఆర్ సూచించారు. ఇకపోతే ట్విట్టర్ వేదికగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంపై మరోసారి మండిపడ్డారు. ఎన్‌పీఏ((పనికిరాని ఆస్తి- నాన్ పర్ఫార్మింగ్ అసెట్) గవర్నమెంట్‌లో భారతదేశ ఎకానమీని నాశనమైందని ధ్వజమెత్తారు. ద్రవ్యోల్బణం 30 ఏండ్ల గరిష్టానికి వెళ్లింది. ఎల్‌పీజీ సిలిండర్ ధర ప్రపంచంలోనే అత్యధికం. 45 ఏండ్లలో అత్యధికంగా నిరుద్యోగ రేటు పెంచారని మండిపడ్డారు. అలాంటి వారు తెలంగాణకు వచ్చి మాకు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత కూడా ప్రశ్నాస్త్రాలు సంధించారు. మీరు కానీ, మీ పార్టీ కానీ పార్లమెంటులో తెలంగాణ అంశాలు, హక్కులను ఎన్నిసార్లు ప్రస్తావించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హక్కుల కోసం టీఆర్ఎస్ పోరాడుతుంటే రాహుల్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వరి కొనుగోలు విధానం ఒకేలా ఉండాలని తాము పోరాడుతున్నప్పుడు ఎక్కడికిపోయారని, తెలంగాణ ప్రాజెక్టులకు రావాల్సిన జాతీయ హోదా, రాష్ట్రానికి రావాల్సిన జీఎస్టీ బకాయిలు, నిధుల గురించి టీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తున్నప్పుడు, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు విద్యాసంస్థలు ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తున్నప్పుడు ఎక్కడున్నారని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. ఈ మేరకు రాహుల్ గాంధీ పర్యటనపై ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. గౌరవ రాహుల్ గాంధీ, మీరు కానీ మీ పార్టీ కానీ ఎన్నిసార్లు పార్లమెంట్‌లో తెలంగాణ అంశాలను, హక్కులను ప్రస్తావించారో చెప్పండని అంటూ ప్రశ్నలు సంధించారు. ఒడి. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను స్ఫూర్తిగా తీసుకుని 11 రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి.

## ప్రధాని మోడీ మరోమారు స్వదేశీ వస్తు నినాదం

(మొదటి పేజీ తరువాయి) న్యూఢిల్లీ, మే 6 (ఆర్ఎన్ఎ): ప్రధాని మోడీ మరోమారు స్వదేశీ వస్తు నినాదాన్ని తీసుకున్నారు. ప్రతి ఒక్కరూ దీనిని అనుసరించాలన్నారు. విదేశీ వస్తువుల పట్ల బానిసత్వ వైఖరిని విడనాడాలని, దేశంలోనే తయారైన వస్తువులను స్వీకరించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. విదేశీ వస్తువులపై ఆధార పడటాన్ని తగ్గించుకోవాలని చెప్పారు. స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. స్టార్టప్‌ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన బిజినెస్ మీట్‌ను వీడియో లింక్ ద్వారా శుక్రవారం ప్రారంభించిన అనణతరం మోదీ మాట్లాడుతూ, నేడు మన దేశం సాధ్యమైనంత వరకు ప్రతిభ, వ్యాపారం, సాంకేతిక పరిజ్ఞానాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. భారతదేశంలో స్లార్టప్ కల్చర్ పెరిగిందన్నారు. మనదేశంలో ప్రతి రోజూ డజన్లకొద్దీ స్టార్టప్ కంపెనీలు నమోదవుతున్నాయన్నారు. వారానికి ఓ యూనికార్న్ ఏర్పడుతోందని చెప్పారు. విదేశీ ఉత్పత్తులపై ఆధార పడటాన్ని తగ్గించుకోవాలన్నారు. ఎగుమతుల కోసం నూతన అవకాశాలను గుర్తించాలని కోరారు. ఈ అంశాలపై స్థానిక మార్కెట్లలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఉత్పత్తుల్లో లోపాలు ఉండకూడదని, పర్యావరణంపై ఎంతమాత్రం ప్రభావం చూపకూడదని చెప్పారు. స్వయం సమృద్ధ భారత దేశం కోసమే తన ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇది దృఢ సంకల్పమని చెప్పారు. ప్రభుత్వ ప్రక్రియలు పారదర్శకంగా మారాయన్నారు. ప్రభుత్వానికి దృఢ నిశ్చయం, ప్రజల మద్దతు ఉంటే మార్పు అనివార్యమని తెలిపారు. జిటో యువ సభ్యులు సృజనశీలురని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలని, ప్రకృతి సేద్యంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. శూన్య వ్యయ బ్జడెట్‌తో ప్రకృతి సేద్యంలో పెట్టుబడులు పెట్టాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, సాగు సాంకేతిక పరిజ్ఞానం, సర్క్యులర్ ఎకానమీలలో మదుపు చేయాలని చెప్పారు. రీసైకిలింగ్, పునర్వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం, ఆరోగ్య సంరక్షణలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఇ-మార్కెట్ పోర్టల్‌లో దాదాపు 40 లక్షల మంది రిజిస్టర్ చేయించుకున్నారని, ఈ పోర్టల్‌ను అధ్యయనం చేయాలని ఏఎ÷క్ష ప్రతినిధులను కోరారు. దీనిలో రిజిస్టర్ చేయించుకున్నవారిలో అత్యధికులు స్వయం సహాయక బృందాలు, చిన్నతరహా, మధ్య తరహా వ్యాపారవేత్తలేనని చెప్పారు. ఈ కొత్త విధానంపై ప్రజలకు నమ్మకం ఉందని చెప్పారు.

## రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి) సాయం అందిస్తామని పేర్కొన్నారు. అటు రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతు కూలీలు, కౌలు రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఆదివాసీలకు పోడు భూములపై యాజమాన్య హక్కు ఉంటుందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలను ప్రభుత్వమే కొంటుందన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని రేవంత్ వెల్లడించారు. పసుపు రైతులను ఆదుకునేందుకు క్వింటాల్ పసుపును రూ.12వేలకు కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణ అంటే పేగు బంధం.. ఆత్మగౌరవం అని.. రైతుల పక్షాన పోరాడే విషయంపై కాంగ్రెస్ సంపూర్ణ బాధ్యత తీసుకుంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2023లో సోనియమ్మ రాజ్యం వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. హనుమకొండలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. 'వరంగల్ డిక్లరేషన్' ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. చేసే అభివృద్ధి పనుల గురించి ప్రసంగించారు. తెలంగాణ అంటే తమకు ఆత్మగౌరవమని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల కుటుంబాలను కేసీఆర్ ఛిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టులను అన్నింటిని పూర్తి చేస్తామన్నారు. చట్టపరంగా రైతు కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని వివరించారు. సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాలు రైతులను మోసం చేశాయని ఆరోపించారు. తెరాస సర్కార్‌కు బుద్ధి చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలో తెరాస రైతులను మోసం చేస్తున్నాయని పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని మోదీ గొప్పగా చెప్పారని... ప్రధాని నిర్వాకం వల్ల రైతుల ఆదాయం తగ్గి... ఖర్చు పెరిగిందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరలు భారీగా పెరిగి సాగు భారమైందని తెలిపారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. రైతు సంఘర్షణ సభ ద్వారా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీలు రైతుల్ని మోసం చేస్తున్నాయి. నరేంద్రమోడీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్నారు. కానీ ఏడేళ్ళలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు రైతుల్ని దగా చేస్తున్నాయి. వివిధ తెగుళ్ళు, వ్యాధులు వచ్చి పంటలు పాడైపోతే.. ఎవరూ పట్టించుకోలేదన్నారు. భారతదేశంలో రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. మొత్తం భారతదేశంలో క్రాప్ ఇన్స్యూరెన్ లేని రాష్ట్రం తెలంగాణ అని నేనడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చిందన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. వరంగల్ సభకు తరలివచ్చిన రైతులకు ధన్యవాదాలు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేది వరంగల్ సభే అన్నారు. ఎనిమిదేళ్ళలో ముస్లిం సోదరులను మోసం చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. రాబోయే 2023లో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే. అధికారులు జాగ్రత్తగా వుండాలి. టీఆర్ఎస్ నేతలంతా దోపిడీ దారులే.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి



(మొదటి పేజీ తరువాయి) ప్రారంభించారని చెప్పారు. ఇప్పటి వరకు కనీసం 10 శాతం ధాన్యం కొనుగోలు కూడా జరగలేదన్నారు. ఐకేపీ కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకే దళారులకు పంటను అమ్ముకుని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయలేదని, ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నష్టపోయిన రైతుల గురించి ఆలోచించాల్సిన ఆర్థికశాఖ మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఎఫ్ సీ ఐ తనిఖీలపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎఫ్ సీ ఐ తనిఖీలు జరిగితే మంత్రికి వచ్చిన సమస్య ఏంటని ప్రశ్నించారు. కమిషన్ల బాగోతం బయటపడుతుందని భయమా..? అని ప్రశ్నించారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈనెల 24 వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,443 ఇంటర్ పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. రాష్ట్రవ్యాప్తంగా 1443 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అన్ని గ్రూపులకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 9.07 లక్షల మంది హాజరుకానున్నారు. 150 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లు, 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించొద్దని నిర్ణయించారు. విద్యార్థుల ఓఎంఆర్ షీట్లలో తప్పులు దొర్లితే అక్కడికక్కడే సరిచేసి ఇవ్వనున్నారు. అన్ని కేంద్రాల్లో విద్యుత్తు, మంచినీటి సదుపాయాలు ఉంటాయి. అత్యవసర వైద్య సేవల కోసం ఆశావర్కర్లు, ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా శుక్రవారం నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి మొత్తం 9లక్షల 14వేల 423 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వృత్తి విద్య పరీక్షలను 87, 435 మంది రాయనున్నారు. ఈ పరీక్షలకు గాను అధికారులు 1,456 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్నాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. పదో తరగతి పరీక్షల్లో వరుసగా ప్రశ్న పత్రాలు లీక్ కావడంతో ముందస్తుగా అధికారులు పరీక్ష కేంద్రాల్లో గట్టి చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం



**నాగార్జునసాగర్, మే 6(అక్షర వెలుగు):** నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి శ్రీ కన్యకా పరమేశ్వరి ధ్వజస్తంభ కార్యక్రమం లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, టూరిజం చైర్మన్ శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్లు కర్ణ అనూష శరత్ రెడ్డి, దేవరకొండ చైర్మన్ అల్లంపల్లి నరసింహులు, హాలియా చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, జెడ్పిటిసిలు పెద్దవూర జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి,తిప్పర్తి జెడ్పిటిసి రాంరెడ్డి, గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు సాగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్ని, హాలియా వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ నిమ్మల ఇందిరా, సాగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కాటు కృష్ణయ్య, టిఆర్ఎస్ నాయకులు హరికృష్ణ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన దండు నాగేశ్వర రావు కళాబృందం గాన కచేరి**

పైలాన్ కాలనీ లోని కన్యకా పరమేశ్వరి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో దండు నాగేశ్వర రావు ఆధ్వర్యంలోని శ్రీ విఘ్నేశ్వర ఆర్కెస్ట్రా కళాబృందం భక్తి పాటలు గాన కచేరి నిర్వహించారు. గాన కచేరి భక్తులను ఎంతగానో ఆకర్షించింది ఈ కార్యక్రమంలో దండు నాగేశ్వర రావు, మోహన్ రావు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ షాప్ యజమానులు

### స్పందించని ఎక్సైజ్ అధికారులు



**ములుగు, మే 06 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని మద్యం షాప్ ముందు ధర్నా చేసిన సిపిఎం నాయకులు మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులను మద్యం షాపు యాజమాన్యం మరియు ఎక్సైజ్ అధికారులు ప్రోత్సహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అని సిపిఎం జిల్లా నాయకులు పొదిళ్ళ చిట్టి బాబు అన్నారు శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న షాపు ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చిట్టి బాబు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వందల స్థానాల్లో మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయిస్తే సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పెడుతూ దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు గుడుంబా పై దాడులు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపులను చూసీచూడనట్టు వదిలి వేస్తూ ఉదాసీనంగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన అన్నారు బెల్టు షాపు యజమానులు సిండికేట్గా మారి మద్యం తాగే వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పరచాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రతి దానికి పైసల తో ముడిపెడుతూ సంపాదనే లక్ష్యంగా మద్యం విక్రయిస్తున్నారని ఆయన అన్నారు వీరిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు ఉండి లేనట్టుగా వ్యవహరించడంపై ప్రజలు అనుమానించాల్సి వస్తుందని ఆయన అన్నారు. పసర గ్రామం లోని సమ్మక్క సారక్క బ్రాంది షాప్ యజమానులు అధిక లాభాల కోసం అక్రమంగా మద్యం తరలిస్తున్నారని బెల్టు షాపు నిర్వహిస్తున్న వారికి ఎంఆర్పి ధరకు కాకుండా అధిక ధరకు మద్యం విక్రయిస్తూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ ఉండటం వలన బెల్టుషాపుల వారు అధిక రేట్లకు మద్యం విక్రయిస్తూ ప్రజల సొమ్ము దోపిడి చేస్తున్నారు అదేవిధంగా కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా మంచినీళ్లకు డబ్బులు వసూలు చేస్తున్నారని గ్లాసులకు కూడా అధిక రేట్లు వసూలు చేస్తున్నారని మద్యం లో కల్తీ చేస్తున్నారని కావున అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నా సమ్మక-సారక్క వైన్స్ పై విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు మరియు జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టి షాప్ ని సీజ్ చేయాలని సిపిఎం పార్టీ గ్రామ కమిటీ కోరడం జరిగిందన్నారు ఈ కార్యక్రమములో సిపిఎం మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి పొదిళ్ళ అంబాల మురళి పసులది రవి సప్పిడి అదిరెడ్డి కదారి నాగరాజు క్యాథమ్ సూర్యనారాయణ సామ చంద్రారెడ్డి గొంది రాజేష్ పల్లపు రాజు దండుగుల కొండయ్య సతీష్ గొర్ల శ్రీను బుర్ర శ్రీను కదారి అశోక్ దేవరాజు కృష్ణ వీరితో పాటు మద్యం కొనుగోలు దారులు తదితరులు పాల్గొన్నారు.

# మాన్య తండా అభివృద్ధి పథంలో ముందుండాలి

### టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్



**ములుగు, మే 06 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండలంలోని రామ్ నగర్ పంచాయతీ మాన్య తండా అన్నింటా అభివృద్ధి పథంలో ముందుండాలని ఆకాంక్షిస్తున్నట్లు టి పి సి సి కార్యదర్శి పైడాకుల అశోక్ అన్నారు శుక్రవారం మాన్య తండా గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపనకు గ్రామస్తులు అడిగిన వెంటనే ఐదు వేల రూపాయల విరాళాన్ని ఆయన అందించారు ఈ సందర్భంగా మాన్య తండా ప్రజలతో అశోక్ మాట్లాడుతూ చిన్న తండ అయినా గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి బొడ్రాయి ని ప్రతిష్టించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. తండా గిరిజనులు అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ముందు ముందు తండా ప్రజల అవసరాల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉండి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు జంపాల చంద్రశేఖర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సూడి సత్తిరెడ్డి, కందుల అశోక్, ఎర్రబోయిన కుమారస్వామి, బొల్లు కుమార్, మూడ్ ప్రతాప్ అశోక్, కట్ల జనార్దన్ రెడ్డి, రమేష్, బొల్లు అనిల్, అజ్మీర సమ్మాలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్తకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



**ములుగు, మే 06 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రతి కార్యకర్త ను టిఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా ఉంటుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సూరపనేని సాయి కుమార్ అన్నారు శుక్రవారం మండలంలోని బాలాజీ నగర్ గ్రామంలో గతంలో ప్రమాదవశాత్తు రుద్ర బోయిన రవికుమార్ మరణించగా ఆయన భార్యకు రెండు లక్షల రూపాయల టీఆర్ఎస్ సభ్యత్వం ఇన్సూరెన్స్ చెక్కును శుక్రవారం అందజేశారు ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు మరణించిన తర్వాత కూడా వారి కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుంది అన్నారు టీఆర్ఎస్ సభ్యత్వ బీమా లో భాగంగ టిఆర్ఎస్ బాలాజీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ కుమారుని మరణానంతరం అతని భార్యకు రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందించినట్లు ఆయన తెలిపారు కార్యకర్తల కుటుంబ సభ్యుల భవిష్యత్తులో కూడా ఆలోచించి తీసుకున్న నిర్ణయంలో భాగంగానే సభ్యత్వ భీమా వర్తించదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి తుమ్మల హరిబాబు, జిల్లా సీనియర్ నాయకులు పోరిక గోవింద నాయక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మాలోత్ గాంధీ, మండల ఉపాధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు భాస్కర్ గౌడ్, ముద్దానపల్లి మోహన్ మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఆదిరెడ్డి, బాలాజినగర్ గ్రామ పెద్దమనిషి మీటు నాయక్ అజ్మీరా, భిక్కు అజ్మీరా నరసింహా భూక్య జగన్ అజ్మీరా, లక్సమన్ వార్డ్ మెంబెర్ వంకుడోత్ మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి నడ్డి విజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు



**ఇబ్రహీంపట్నం మే 6 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి నడ్డి విజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వెల్లడించారు. వరంగల్లో జరిగిన సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను ప్రజల దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. అసైన్డ్ భూముల పై పూర్తి హక్కులు కల్పిస్తామని, ప్రతి రైతుకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, సంవత్సరానికి ఎకరాకు 15000 లు, రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొంటుందని, పంటలకు మద్దతు ధర వరికి 2500, పత్తికి 6500, పసుపు 12000, మిర్చి 15000, మొక్కజొన్న 2200 ,భూమిలేని ఉపాధిహామీ రైతు కూలీలకు ఏడాదికి 12000 రైతు కూలీలు, భూమి లేని రైతులకు సైతం రైతు భీమా పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మొదటిరోజే డిక్లరేషన్ చేస్తామని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కానీ ప్రస్తుత కేసీఆర్ దొర పాలనలో తెలంగాణ రైతుకు పూర్వ వైభవం తెచ్చేలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందడుగు లో ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన

### పాఠశాలల్లో జూన్ నుంచి ఇంగ్లీస్ మీడియం ● విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి



**రంగారెడ్డి, మే 6 (అక్షర వెలుగు):** మన ఊరు- మన బడిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల ను కల్పిస్తున్నామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలలో జూన్ నుంచి ఇంగ్లీస్ మీడియాన్ని ప్రవేశపెడుతున్నామని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆమె పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఎంపీపీ చాంబర్లో మన ఊరు- మనబడిపై సమీక్ష సమావేశాన్ని జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా మహేశ్వరంలోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.4 కోట్ల 70 లక్షలు మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు. ఈ నిధులను పాఠశాలల మరమ్మతులు, వంట రూములు, టాయిలెట్స్, గ్రీనరీ, మంచినీరు ఏర్పాటు చేసేందుకు వినియోగిస్తామన్నారు. గ్రామాలలో ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా నాయకులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 వేల ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునిత, తసీల్దార్ ఆర్పీ జ్యోతి, సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ సభకు రాజగోపాల్‌రెడ్డి దూరం

(మొదటి పేజి తరువాయి) ఎమ్మెల్యేలందరూ, ఇతర నాయకులు హనుమకొండలో బిజీగా గడుపుతున్నారు. కానీ రాజగోపాల్ రెడ్డి మాత్రం ఇప్పటి వరకు హనుమకొండ వైపు వెళ్లనేలేదు. క్యారెక్టర్ లేని వారి దగ్గర పని చేయలేనంటూ కొద్ది రోజుల క్రితం నియోజకవర్గం నాయకులతో రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో అంటిముట్టనట్టుగానే ఉన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకత్వమంతా ఇటీవల ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని కలిసినప్పుడు కూడా రాజగోపాల్ రెడ్డి దూరంగా ఉన్నారు. పిసిసి చీఫ్‌గా రేవంత్‌ను నియమించిన నాటి నుంచి ఆయన దూరంగా ఉంటున్నారు. ఆయన అన్న వెంకట్ రెడ్డి రాజీపడ్డా కూడా రాజగోపాల్ మాత్రం రాజీపడకుండా కొనసాగుతున్నారు.

# పరువు హత్యపై గవర్నర్ ఆరా

### నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశం

**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** : మతాంతర వివాహం చేసుకుందనే కోపంతో సోదరి భర్తపై.. ఆమె సోదరుడు ఇనుపరాడ్లు, కత్తులతో దాడి చేసి హతమార్చిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాగా నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై గవర్నర్ తమిళిసై స్పందించారు. ఏడేళ్ల నుంచి ప్రేమించుకుంటున్నారు. పెద్దలు ఒప్పుకోకపోవడంతో ఆర్యసమాజ్‌లో వివాహం చేసుకున్నారు. సేల్స్‌మెన్‌గా ఉద్యోగం చేస్తున్న నాగరాజు.. కొద్దినెలల కిందట అశ్రిన్‌తో కలిసి విశాఖపట్నంలో ఉంటూ.. ఇటీవలే హైదరాబాద్ సరూర్‌నగర్?కు మకాం మార్చారు.వీరి కదలికలపై కన్నేసిన అశ్రిన్ సోదరుడు.. తన బంధువు, స్నేహితుడితో కలిసి నాగరాజు హత్యకు పథకం రచించాడు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో వీరు బైక్‌పై బయటకు వెళ్తుండగా.. బండి ఆపి మారణాయుధాలతో దాడి చేసి హతమార్చారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు యువతి సోదరుడు, బావను పట్టుకుని అరెస్టు చేశారు.

# సరూర్‌నగర్ పరువు హత్యపై తరుణ్‌చుగ్ ట్వీట్

### స్పందించి నోటీసులు జారీచేసిన ఎస్సీ కమిషన్

**హైదరాబాద్,మే 6 (అక్షర వెలుగు):** సరూర్ నగర్ హత్య ఘటనపై బీజేపీ నేత తరుణ్ చుగ్ ట్వీట్ ద్వారా స్పందించారు. మతాంతర వివాహం చేసుకున్నందుకు దళిత యువకుణ్ని హతమార్చడం దారుణమన్నారు. తరుణ్ చుగ్ ట్వీట్‌కి నేషనల్ ఎస్సీ కమిషన్ స్పందించారు. తెలంగాణ పోలీస్‌లకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వాలంటూ ఎస్సీ కమిషన్ చైర్మన్ విజయ్ మతాంతర విహహం చేసుకున్నారనే ఆగ్రహంతో యువతి సోదరుడు పగతో రగిలిపోతూ మరికొందరితో రంగారెడ్డి జిల్లా మర్‌పల్లికి చెందిన బిల్లాపురం నాగరాజు (25), పోతిరెడ్డిపల్లెకు చెందిన అశ్రిన్ సుల్తానా (23) కాలేజీ రోజుల నుంచి ప్రేమించుకుంటున్నారు. మతాలు వేరు కావడంతో వీరి పెళ్లికి అశ్రిన్ సుల్తానా కుటుంబసభ్యులు ఒప్పుకోలేదు. అయితే జనవరి 31న ఆర్యసమాజ్‌లో నాగరాజు-అశ్రిన్ సుల్తానా వివాహం చేసుకున్నారు. తొలుత బాలానగర్ ప్రాంతంలోని అ÷-దదె ఇంట్లో కాపురం పెట్టారు. తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ పెళ్లికి మునుపు వికారాబాద్ పోలీసులను.. పెళ్లి తర్వాత బాలానగర్ పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలో బుధవారం నాగరాజు, అశ్రిన్ దంపతులు.. బైక్‌పై ముసారాంబాగ్ వెళ్లారు. తిరిగి ఈ జంట ఇంటికి వస్తున్న సమయంలో కొందరు బైక్‌ను అడ్డగించి నాగరాజుపై దాడి చేసి చంపారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# ప్రజలతో మమేకమే పోరాడే వారికే కాంగ్రెస్ టిక్కెట్లు



టిఆర్ఎస్, బిజెపిలతో లాలూచీ పడే నేతలు అవసరం లేదు

ప్రజల కోసం పనిచేసే వారినే కాంగ్రెస ఆదరిస్తుంది

తెలంగాణలో ఇక టిఆర్ఎస్‌తో డైరెక్ట ఫైట్ ఉంటుంది

వరంగల్ సభలో తేల్చి చెప్పిన రాహుల్

**వరంగల్, మే 6 (అక్షర వెలుగు):** టీఆర్ఎస్, బీజేపీ నేతలతో లాలూచీ పడితే సహించేది లేదని, ఎంత పెద్ద నేతలైనా కాంగ్రెస్ నుంచి బయటకు పంపిస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ హెచ్చరించారు. ప్రలజకోసం పని చేసే వారికే ఆదరణ ఉంటుందని, ఎన్నికల్లో వారికే టిక్కెట్లు ఇస్తామని కూడా వరగంల్ వేదికగా కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా,,ఎంతటి వారైనా ఉపేక్షించబోమని కూడా స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం ఎలాంటి పైరవీలను కూడా అంగగీకరించమన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై వారితో పనిచేయాలన్నారు. తెలంగాణ ఆకాంక్షలను కాంగ్రెస్ నెరవేరుస్తుందన్న సందేశాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. ఇకపోతే తెలంగాణను దోచుకున్న వ్యక్తితో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోదని రాహుల్ స్పష్టం చేశారు. హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన 'రైతు సంఘర్షణ సభ'లో ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడిస్తాం. ఇది కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య ప్రత్యక్ష యుద్ధం అని రాహుల్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు అంత సులభంగా జరగలేదని.. రాష్ట్రం కోసం ఇక్కడి తల్లులు తమ రక్తం, కన్నీరు ధారపోశారని, తెలంగాణ ఏ ఒక్కరి కోసం ఏర్పడలేదన్నారు. తెలంగాణ అనేది ప్రజల కల అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఎంతో మంది త్యాగంతో ఏర్పడిందన్నారు. తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లయినా అభివృద్ధి కలగానే ఉందని, తెలంగాణ వల్ల కేవలం ఒక్క కుటుంబానికే లబ్ది జరిగిందన్నారు. తెలంగాణ కన్న కల ఏమైంది. తెలంగాణ ప్రజలకు ఏం లాభం జరిగింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయా?. భర్తలను కోల్పోయి రైతుల భార్యలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రైతుల ఆత్మహత్యలకు బాధ్యులు ఎవరని' రాహుల్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల కలను నెరవేర్చింది కాంగ్రెస్. తెలంగాణలో ఉన్నది ముఖ్యమంత్రి కాదు రాజులా వ్యవహరిస్తున్నారు. రాజుకు ప్రజల సమస్యలు పట్టవు. ఛత్తీస్‌గడ్‌లో ఎన్నికల ముందు రెండు వాగ్దానాలు చేశాం. రైతుల రుణమాఫీ, పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని తెలుసు. అయినప్పటికీ రాష్ట్రం ఇచ్చాం. తెలంగాణ వచ్చాక, ప్రజా, రైతు, కార్మిక ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశించారు. ఇప్పుడు తెలంగాణలో ఉన్నది సీఎం కాదు. రాజరికం. ముఖ్యమంత్రి ప్రజల మాట వింటారు.. రాజు ప్రజల మాట వినడు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షలు రుణమాఫీ. మేం చెబుతున్నది ఉత్తుత్తి హామీలు కాదు. తెలంగాణ కల నెరవేర్చడంలో రుణమాఫీ తొలి అడుగు. ఇది కేవలం రైతు డిక్లరేషన్ కాదు.. రైతుల కోసం కాంగ్రెస్ ఇస్తున్న గ్యారంటీ. తెలంగాణలో ఉన్న ప్రతి రైతు కాంగ్రెస్ డిక్లరేషన్ చదవాలి. డిక్లరేషన్‌లో ఉన్న ప్రతి మాటకు కాంగ్రెస్ గ్యారంటీ. తెలంగాణ రైతులకు మెరుగైన జీవితాలను అందిస్తాం.' అని రాహుల్ అన్నారు. టిఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంటుందనే ప్రచారాన్ని కూడా గట్టిగానే ఖండించారు. టీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని ఆయన తేల్చిచెప్పారు. గత 8 ఏళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను వంచించిందన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల ఒక్క కుటుంబానికే మేలు జరిగిందని తెలిపారు. యువకుల కలతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల పోరాటం వెనుక కాంగ్రెస్ ఉందన్నారు. పార్టీకి నష్టం జరిగినా తెలంగాణకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ అధినేత సోనియా ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం కాక... ఓ రాజులా సీఎం కేసీఆర్ పరిపాలిస్తున్నారని తప్పుబట్టారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకటన కాదు.. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ అని స్పష్టం చేశారు. డిక్లరేషన్ అమలు కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని చెప్పారు. టీఆర్ఎస్, బీజేపీలతో లోపాయికారిగా పనిచేసేవాళ్లు తమకవసరం లేదని తేల్చిచెప్పారు. టీఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేసినవాళ్లను ఊరికి వదలబోమని రాహుల్ హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలకు రాహుల్ గాంధీ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు ఎవరు దగ్గరగా ఉంటారో వారికే టికెట్ ఇస్తామని ప్రకటించారు. ప్రజలకు ఎవరు దగ్గరగా ఉంటారో వారికే టికెట్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ విధానాలు, సిద్ధాంతాలు విమర్శించేవారిని ఎంత పెద్దవారైనా సహించమని హెచ్చరించారు.

# టిడిపి సీనియర్ నేత, మాజీమంత్రి బొజ్జల మృతి



(మొదటి పేజి తరువాయి)ఎమ్మెల్యేగా గెలిచారు. మాజీ సీఎం చంద్రబాబు కాబినెట్‌లో ఆయన అటవీశాఖ మంత్రిగా పనిచేశారు. అలిపిరి ఘటనలో చంద్రబాబుతో పాటు బొజ్జల కూడా గాయపడి ప్రానాలతో బయటపడ్డారు. బొజ్జల మృతిపై తెలంగాణ సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తనకు అత్యంత ఆత్మీయుడిని కోల్పోయానని అన్నారు. బొజ్జల మృతికి టిడిపి అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల బొజ్జల పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన నివాసంలోనే చంద్రబాబు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపించారు. టీడీపీ పేరు మీద రూపొందించిన కేక్‌ను బొజ్జలకు చంద్రబాబు స్వయంగా తినిపించారు. కొద్దిసేపు ఆయనతో మాట్లాడారు. తీవ్ర అనారోగ్యం తో మూడు నెలలపాటు ఆస్పత్రిలో ఉన్న బొజ్జల ఇటీవలే కొంత కోలుకొని ఇంటికి తిరిగి వచ్చారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో తిరిగి ఆయనను కుటుంబసభ్యులు అపోలో ఆసుపత్రిలో చికిత్స అందించారు. హైదరాబాద్‌లోని నివాసంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ను కుటుంబ సభ్యులు హుటాహుటిన అపోలో ఆస్పత్రికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో ఆయన తుది శ్వాస విడిచారు. చిత్తూరు జిల్లా ఉరందూరులో 1949, ఏప్రిల్ 15న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జన్మించారు. ఆయన తండ్రి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే గంగా సుబ్బరామిరెడ్డి వారసుడిగా 1989లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం తరఫున పోటీ చేసి 1989-1994, 1994-1999, 1999-2004, 2009-2014, 2014-2019 సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా గెలిచి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రజలకు సేవ అందించారు. 1999-2004లో ఐటీ, ఆర్అండ్‌బీ మంత్రిగా, 2014లో అటవీ శాఖ మంత్రిగా బొజ్జల పనిచేశారు. అయితే బొజ్జల ఆకస్మికంగా మృతి చెందడంతో టీడీపీ నేతలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

# ఏ మొహం పెట్టుకొని రైతు సభ నిర్వహిస్తున్నారు?

### రాహుల్ రాకపై మండిపడ్డ మంత్రి వేముల

**హైదరాబాద్, మే 6 (అక్షర వెలుగు):** రాహుల్ సభ పెట్టడంపై విమర్శలు గుప్పిస్తున్న టిఆర్ఎస్ నేతలు ..కాంగ్రెస్‌పై విరుచుకు పడుతున్నారు. తెలంగాణలో రైతు సంఘర్షణ యాత్రకు కాంగ్రెస్ సిద్ధమవుతున్న తరుణంలో.. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏ మొహం పెట్టుకొని వరంగల్‌లో ఈ సభ నిర్వహిస్తున్నారని కాంగ్రెస్‌ని నిలదీశారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ పదేళ్ళ పాలనలో ఉన్నప్పటికీ, రాష్ట్రానికి పెద్దగా చేసిందేమీ లేదని ఆరోపించారు. అప్పుడు వ్యవసాయానికి మూడు విడతల్లో ఏడు గంటల కరెంట్ ఇచ్చారని, విత్తనాలు ఎరువుల కోసం చెప్పులు పెట్టి మరీ లైన్‌లో నిల్చోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ, ఇప్పుడు కాలు మీద కాలు వేసుకొని ఇష్టం వచ్చినప్పుడు నీళ్ళను పారిస్తున్నామన్నారు. 24 గంటల కరెంటు, కాళేశ్వరంతో సాగు నీళ్ళిచ్చి.. వ్యవసాయాన్ని నిలబెట్టామన్నారు. ఏడేళ్లలో 70 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయన్నారు. తెలంగాణ వడ్లు కొనాలని కేంద్రమంత్రిని కోరితే.. తెలంగాణ ప్రజలకు నూకలు తినడం అలవాటు చేయాలని అవమానించా రన్నారు. పసుపు బోర్డు ఆశతో రైతులు ఓటేస్తే ఒకరు మోసం చేశారు, అతనికి కచ్చితంగా రైతుల ఉసురు, శాపం తగులుతుందని ఎంపి అర్వింద్‌పై ప్రశాంత్ రెడ్డి

